క్లుప్తంగా

వీధిలైట్లు వెలగక ఇబ్బందులు

దుగ్గొండి : మండలంలోని గోపాలపురంలో సుమారు 20 రోజులుగా వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగానే మండిపడుతున్నారు. సర్పంచ్‌ల పాలన పోయి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన క్రమంలోనే గ్రామాల్లో నిత్యం విద్యుత్ కోతలు, ఇతర సమస్యలు తలెత్తినా పట్టించుకున్న దాఖలాల్లేవని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్ల సమస్యను సత్వరమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బోరు పనులు ప్రారంభం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లి గ్రామ శివారులోని హలియా తండాలో బోరు ఏర్పాటు పనులను మాజీ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ బుధవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో నీటి ఎద్దడిని నివారించే లక్ష్యంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బోరు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారుపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు భట్టు శివ, మాజీ సర్పంచ్ గుగులోతు ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ గుగులోత్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు డ్రిప్ పైపులు దగ్ధం



దుగ్గొండి : ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని డ్రిప్ పైపులు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. గ్రామానికి చెందిన కొందరు రైతులు వారి మొక్కజొన్న వ్యర్థాలను తగులబెట్టారు. ఈ క్రమంలో గాలి తీవ్రతకు మంటలు చుట్టుపక్కల్లో వ్యాపించగా గోపు అనంతరెడ్డికి చెందిన డ్రిప్ పైపులు దగ్ధమయ్యాయి. సుమారు రూ.3 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రభుత్వం తనకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

కాల్వ ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోండి

దుగ్గొండి : రైతులకు సాగు నీరు అందించే పంట కాల్వను పూడ్చి ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ శబూఖ ఆధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని నాచినపల్లిలోని ఈదుల చెరువు ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందించే బంధం చెర్వు కాల్వను రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటసుబ్బయ్య ఆక్రమించినట్లు తెలిపారు. రైతులకు సాగునీరు సైతం అందకుండా చేశారని చెప్పారు. ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి వెంకటసుబ్బయ్యపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయకట్టు రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

హనుమాన్ నగర సంకీర్తన

కొత్తగూడ: మండలకేంద్రంలో హనుమాన్ మాలధరించిన స్వాములు హనుమాన్ విగ్రహంతో ఘనంగా నగర సంకీర్తన చేశారు. రామ నామ జపం చేస్తూ స్వాములు ర్యాలీ నిర్వహించారు. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ అన్నదానం ఏర్పాటు చేశారు.

రుణమాఫీ చేయాలి

కొత్తగూడ: రైతులకు రుణమాఫీ జూన్ 15లోపు చేసి కొత్త రుణాలు అందించాలని సీపీఐ (ఎంఎల్), న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఆయిలయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ కోసం ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో బూర్క వెంకటయ్య, యాదగిరి యుగేంధర్, శ్రీశైలం, మంగన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం లారీ బోల్తా

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ వద్ద బుధవారం తెల్లవారుజామున జాతీయరహదారిపై అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ నుంచి ఊరుగొండలోని మణికంఠ రైస్‌మిల్లుకు వెళ్తున్న క్రమంలో లారీ ఒగ్లాపూర్ వద్దకు రాగానే అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. లారీలో 800బస్తాలకు పైగా ధాన్యం ఉండగా రహదారిపైనే పడిపోయాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

ధా(ద్రై)న్యం



నేలవాలిన పంటలో మొలకెత్తిన ధాన్యం

చెన్నారావుపేట : ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షం రైతన్నలను నిండా ముంచింది. పెట్టుబడులు కూడా గిట్టుబాటు కాని దయనీయ స్థితిలో రైతన్న వేదనకు గురౌతున్నాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆదుకుంటే తప్ప పంట నష్టపోయిన రైతన్న బాధలు తీరే పరిస్థితి లేదు.

మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన నాంపెల్లి స్వామి (సిద్దప్ప), జన్ను రవి, తదితర రైతుల పంట పొలాలు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నేలవాలాయి. ఈ క్రమంలో వర్షపు నీటితో తడిసిన ధాన్యం మొలకెత్తి నారుమడిని తలపిస్తున్న పరిస్థితి రైతన్నను కన్నీరు పెట్టిస్తోంది. పొలంలోకి వెళ్లి చూసిన రైతులు గుండె బరువెక్కి మానసిక వేదనకు గురౌతున్నారు. స్వామి వేసిన ఎకరం పొలంలో అర ఎకరం పొలం నేలవాలి మొలకెత్తగా సుమారుగా 25 వేల నష్టం వాటిల్లింది. అలాగే జన్ను రవికి చెందిన సుమారు 12 గుంటల పొలం నేలవాలి మొలకెత్తడంతో సుమారు రూ.15 వేల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు సత్వరమే స్పందించి పంటలు నష్టపోయిన రైతన్నలను ఆదుకునే దిశగా కార్యాచరణ చేపట్టాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

కన్నీళ్లే మిగిలాయి..



ఆరుగాల శ్రమించి పండించిన పంట నీటి పాలయ్యింది. మాకు కన్నీళ్లే మిగిలాయి. చేతికొచ్చిన పంట అకాల వర్షానికి నేలవాలి మొలకెత్తి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎకరం భూమిలో వరి సాగు చేశా. పంట కొద్దామనే సమయానికి అకాల వర్షాలు అందుకున్నాయి. ఈ క్రమంలో సుమారు అర ఎకరం పంట నేలవాలింది. పెట్టుబడులతో కలిపి సుమారు రూ.25 వేల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి.

-నాంపెల్లి స్వామి, రైతు, పాత మగ్దుంపురం

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



సంగెం : సమావేశంలో మాట్లాడుతున్న ప్రణవ్

గీసుకొండ/సంగెం : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను పరకాల నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ వొడితల ప్రణవ్ కోరారు. గీసుకొండ మండలంలోని మరియపురం, సంగెంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాలకు ప్రణవ్ అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లపాటు మోసపూరిత పాలన సాగించిన బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పేలా మల్లన్నకు అర్హులైన పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. అనంతరం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సమావేశాల్లో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనవాస్, మాధవరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ గాదె దయాకర్, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, ఎంపీపీ కళావతి, నాయకులు కొండేటి కొమురారెడ్డి, జక్కు కవిత, దుపాకి సంతోశ్, వీరగోని రాజ్‌కుమార్, ఆగపాటి రాజు, పసునూరి సాల్మన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత కీలకం



చెన్నారావుపేట : పాఠశాలల అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కీలకమని ఎంపీడీఓ గోవిందరావు తెలిపారు. మండలంలోని జల్లి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని చెప్పారు. టాయిలెట్ల, విద్యుత్, ఇతర పనులు పూర్తి కావాలని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయాకర్, స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాధురి, వీఓ కోమల, సీఆర్పీ సంపత్, మెసెంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

నల్లబెల్లి : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ బలపర్చిన తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించారు. మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. మల్లన్న గెలుపునకు శ్రేణులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేశ్, నాయకులు పెంతల కొమురారెడ్డి, జెట్టి రామ్మూర్తి, మామిండ్ల కొమురెల్లి, బొట్ల సునీల్, రాపర్తి మల్లయ్య, ధీకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు



నల్లబెల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జోరు వీరయ్య, ముత్యం రాజు, ఆరె రాజు పాల్గొన్నారు.

జాబ్ మేళా



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారం గ్రామంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో అపోలో ఫార్మసీ సంస్థ ప్రతినిధులు బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. పలువురు నిరుద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహించి పలు కంపెనీల్లో పని చేయడానికి ఎంపిక చేశారు. ఎంపికైన యువతకు కళాశాల దూర విద్యా కేంద్రం కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్, అపోలో ఫార్మసీ హెచ్ఆర్ ఉద్యోగి రఘుపతి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణయ్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



నర్సంపేట : ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సంపేట : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీజేపీ బలపర్చిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో పట్టభద్రులను, ప్రైవేటు టీచర్లు, డాక్టర్స్, అడ్వకేట్లను శ్రీనివాస్ ఆధ్వర్యంలోని బృందం బుధవారం కలిసి ఓటు అభ్యర్థించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రేమేందర్‌రెడ్డిని గెలిపిస్తే యువతకు అండగా నిలుస్తారని చెప్పారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా కోకన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, బూత్ అధ్యక్షుడు అన్వేశ్ పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీని గెలిపిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులు, విద్యావంతులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించిందని తెలిపారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున్‌రెడ్డి, విద్యోదయ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, తదితర పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాంగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి రాపాక సందీప్, నాయకులు మాచర్ల రాజేందర్, దొనికెన అశోక్, బద్దం రాజు, కూస వెంకన్న, పసుల అశోక్, మాచర్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన మిర్యాల సుజాత-దేవేందర్‌రెడ్డి దంపతులు వారి కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి బుధవారం రూ.10 వేల విరాళం అందజేశారు. తొలుత దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, అర్చకుడు పరాశరం సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



వెంకన్నను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యశస్విని

రాయపర్తి : మండలంలోని జయరాంతండా (ఎస్)కు చెందిన గుగులోతు మారోని, గట్టికల్ పాలిష్తండాకు చెందిన భూక్య సుమలత ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం తిర్మలాయపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రబోయిన వెంకన్నను అతడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఆమె వెంట తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, అఫ్రోజ్, మచ్చ కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, నాయకులు కృష్ణారెడ్డి, వల్లపు కుమార్, భూక్య సమ్మయ్య, సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సయ్య, నర్సింహారెడ్డి, నరోత్తంరెడ్డి, మచ్చ రమేశ్, గారె భిక్షపతి, ఉస్మాన్, భూక్య పరమేశ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, పూజారి వేణుగోపాలాచార్యులు, యాజ్ఞికులు నంద్యాల అనంత శేషరాజన్ బృందం పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు రమేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా నృసింహ జయంతి



గీసుకొండలో పూజ చేస్తున్న అర్చకులు, భక్తులు

గీసుకొండ : మండలంలోని గీసుకొండ, కొమ్మాల గ్రామాల్లోని లక్ష్మీనృసింహస్వామి ఆలయాల్లో నృసింహ స్వామి జయంతిని బుధవారం కనుల పండువగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కొమ్మాల ఆలయంలో లక్ష పుష్పార్చన, శత కళశాభిషేకం తదితర పూజలు చేశారు. అర్చకులు రామాచారి, విష్ణు పూజలు నిర్వహించగా బీఆర్‌ఎస్ నాయకుడు వీరాటి రవీందర్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజించారు. అలాగే గీసుకొండ ఆలయంలో ప్రధాన అర్చకులు పాకాల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, మంజుల, కమిటీ సభ్యులు రామా కుమారస్వామి, బండారి నరేందర్, కర్ణకంటి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌లోని శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1993–94వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. 30 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు చేరుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం గురువులకు సన్మానించారు. కార్యక్రమంలో తాళ్ల రాజేందర్, వనం శ్రీకాంత్, రామారావు, తిరుపతి, నాగరాజు, నరేందర్, హరి, మధు, సరిత, వెంకటలక్ష్మి, శోభారాణి, రామచందర్ పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణ బాధ్యత



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎఫ్ఆర్ఓ, తదితరులు

నర్సంపేట : జీవ వైవిధ్య పరిరక్షణను సామాజిక బాధ్యతగా ఎఫ్ఆర్ఓ రవికిరణ్ అభివర్ణించారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ అటవీ క్షేత్ర కార్యాలయ ఆవరణలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవికిరణ్ మాట్లాడారు. భూమిపై జీవరాశుల మనుగడలో జీవ వైవిధ్యం తప్పనిసరి అని చెప్పారు. వాతావరణ కాలుష్యం వల్ల అనేక జీవ రాశులు మనుగడ కోల్పోతున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతీఒక్కరు పాటు పడాలని కోరారు. ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ భూమిపై జీవాల భేదాన్ని జీవ వైవిధ్యం అంటారని తెలిపారు. పర్యావరణ కాలుష్యంతో భూగోళం వేడెక్కి జీవ వైవిధ్యం దెబ్బ తింటోందన్నారు. అనేక జీవ, వృక్ష జాతులు అంతరించి పోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రతీఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఛాయ సంస్థ నిర్వాహకుడు కోట డేవిడ్ మాట్లాడుతూ మానవజాతి మనుగడ జీవ వైవిధ్య పరిరక్షణ మీదే ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్ల ప్రత్యేక పలు జీవ, వృక్ష జాతులు అంతరించి పోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కన్జ్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం గౌడ్, సోషల్ వలంటీర్ మొగిలిచర్ల రాము సేవక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు చంద్రమౌళి, నార్య, బేస్ క్యాంపు ఉద్యోగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి పంపాలి

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



రాయపర్తి : మాట్లాడుతున్న దయాకర్‌రావు

పర్వతగిరి : వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓటేసి మండలికి పంపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పట్టభద్రులను కోరారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో దయాకర్‌రావు మాట్లాడారు. మాయమాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. బ్లాక్ మెయిలర్‌కు, విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీగా అభివర్ణించారు. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకుంటున్న వ్యక్తికి బుద్ధి చెప్పాలని కోరారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : పట్టభద్రులు, విద్యావంతులు బ్లాక్‌మెయిల్ అభ్యర్థిని ఓడించి బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. వర్ధన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రసమయి బాలకిషన్, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో గెలుపు ఖాయం



మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

నెక్కొండ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్‌ఎస్ బలపర్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్ తెలిపారు. నర్సంపేటలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తలపెట్టిన ఉపఎన్నిక సన్నాహక సమావేశానికి మండలం నుంచి భారీ సంఖ్యలో పట్టభద్రులు, శ్రేణులు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేశ్ నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలన సాగిస్తోందని చెప్పారు. ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. యువత పక్షాన శాసన మండలిలో గళమెత్తుతాడని తెలిపారు. రాకేశ్‌రెడ్డికే పట్టభద్రులు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్, దేవనబోయిన వీరభద్రయ్య, శివకుమార్, బొడ్డుపల్లి రాజు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలను అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న శంకరయ్య

గీసుకొండ : వానా కాలంలో రైతులు వినియోగించే విత్తనాల్లో కల్తీని అరికట్టాలని రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వీరగోని శంకరయ్య ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో పలు చోట్ల విత్తనాల కల్తీ జరుగుతోందని చెప్పారు. కల్తీ విత్తనాల వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని, మక్కలను ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బొడ్డుపల్లి సాయిలు, మడ్డి రాజారాం, కోట సాయిలు, పాషా, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ విచారణ

ఖిలా వరంగల్: ప్రేమ వివాహం చేసుకుని వరకట్న వేధింపులు, కులం పేరుతో దూషిస్తున్న ఓ వ్యక్తిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో ఏసీపీ నందిరామ్ నాయక్ బుధవారం విచారణ చేపట్టారు. పడమర కోటకు చెందిన శాబోతు స్వామి, లేబర్‌కాలనీకి చెందిన భార్గవి కులాంతర వివాహం చేసుకోగా వారికి కూతురు జన్మించాక గొడవలు మొదలయ్యాయి.

కార్మికులు ఉద్యమించాలి

వరంగల్ చౌరస్తా: సమస్యల పరిష్కారానికి బీడీ కార్మికులు ఉద్యమించాలని బీడీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాసీం కోరారు. లక్ష్మీపురంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు అంజలి, గోనె శ్రీహరి, కవిత, రమాదేవి, స్వరూప, శ్రీలత, జరీనా బేగం, రజిని పాల్గొన్నారు.